News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :181 | ఖమ్మం | ఆదివారం, ఆగస్టు 18, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# బడ్జెట్ సాయం సత్వరం అందించండి

ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు వినతి
కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, నడ్డాలతో చర్చలు
విశాఖ ఉక్కు భవిష్యత్తుపై కుమారస్వామితో సమాలోచన



కేంద్ర ప్రభుత్వం జులై 23న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చేసిన కేటాయింపులకు సంబంధించిన నిధులను వేగంగా విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోం మంత్రి అమిత్ షాలకూ ఇదే మాట విన్నవించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం దిల్లీకి వచ్చిన ఆయన శనివారం సాయంత్రం ప్రధాని మోదీతో ఆయన అధికార నివాసం 7-లోక్‌కల్యాణ్‌మార్గ్‌లో సుమారు గంటపాటు సమావేశమయ్యారు. అక్కడి నుంచి నేరుగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయానికి వెళ్లి, సుమారు గంటపాటు భేటీ అయ్యారు. అక్కడికే కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి కూడా వచ్చి ఆ సమావేశంలో భాగస్వాములయ్యారు. ఇందులోనే విశాఖ ఉక్కు భవిష్యత్తుపై చర్చించారు. తర్వాత హోం మంత్రి అమిత్ షా ఇంటికి వెళ్లి గంటపాటు సమావేశమయ్యారు.

వివరాలు 2లో..



# 'రుణమాఫీ'పై ఫ్లెక్సీల రగడ

- హరీశ్ రాజీనామా చేయాలని ఫ్లెక్సీలు
- వాటిని చించేసిన బీఆర్ఎస్ లీడర్స్
- సిద్దిపేటలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై దాడి
- కేసీఆర్ ఫ్లెక్సీని చించేసిన కాంగ్రెస్ కార్యకర్తలు
- సీఎం రేవంత్ ఫ్లెక్సీ ఏర్పాటుకు కాంగ్రెస్ యత్నం
- ర్యాలీగా బయల్దేరిన కాంగ్రెస్ లీడర్లను అరెస్టు చేసిన పోలీసులు
- ఎమ్మెల్యే నివాసంపై దాడి జరిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటి: ట్విట్టర్ లో హరీశ్ రావు

జిల్లా కేంద్రంలో నిన్న అర్ధరాత్రి నుంచి టెన్షన్ వాతావరణం నెలకొంది. రూ. రెండు లక్షల రుణమాఫీని పంద్రాగస్టులోపు అమలు చేసినందన హరీశ్ రావు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వాటిని బీఆర్ఎస్ నేతలు చించివేసేందుకు యత్నించగా కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడికి చేరుకొని ఆందోళనకు దిగారు. క్రమంలో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతింపజేశారు. బీఆర్ఎస్ నాయకులను పోలీసు స్టేషన్ కు తరలించారు. ఇదిలా ఉండగా.. అర్ధరాత్రి దాటాక కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై దాడి చేశారు. క్యాంప్ ఆఫీసు బయట ఉన్న కేసీఆర్ ఫ్లెక్సీలను చించివేశారు. ఫర్నిచర్ ధ్వంసం చేశారు. తో పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనపై హరీశ్ రావు ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఎమ్మెల్యే అధికారిక నివాసంపై అర్ధరాత్రి పూట కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం బాధాకరమని చెప్పారు. ఈ దాడిని అడ్డుకోవాల్సిన పోలీసులే

వివరాలు 2లో..

## ఆగస్టు 15 లోగా రుణమాఫీ పూర్తిచేస్తామన్నారు.. ఎక్కడ చేశారు?



- సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత
- ఎన్నికల మేనిఫెస్టోలో 40 వేల కోట్లు మాఫీ చేస్తామన్నారు
- కేబినెట్ భేటీలో 31 వేల కోట్లకు తగ్గించారు
- బడ్జెట్ లోనేమో 26 వేల కోట్లు కేటాయించారని హరీశ్ రావు విమర్శ
- తీరా చేసిందేమో 17 వేల కోట్ల రూపాయలు మాత్రమేనని ఆరోపణ
- రైతు రుణమాఫీపై హరీశ్ రావు కీలక ప్రెస్ మీట్

వివరాలు 2లో..

# పోలవరం దస్త్రాల దహనం

అక్రమాల ఆధారాల్ని మాయం చేసేందుకేనని అనుమానం
పరిశీలించి.. సగం కాల్చినవి నకళ్లేనని ఆర్డీవో వెల్లడి
పూర్తిగా కాలినవాటి జోలికి వెళ్లని యంత్రాంగం

తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలోని పోలవరం ప్రాజెక్టు పరిపాలనా కార్యాలయం దస్త్రాలను గుట్టుగా కాల్చేశారు. ఈ వ్యవహారం శనివారం వెలుగులోకి వచ్చింది. పోలవరం ఎడమ ప్రధాన కాలువ భూసేకరణ విభాగం దస్త్రాలుగా పేర్కొంటున్న వీటిని.. కార్యాలయ గేటు బయట సిబ్బంది కాల్చేశారు. మీడియా వెలుగులోకి తేవడంతో సగం కాలిన కొన్నింటిని లోపలకు తరలించారు. ఉన్నతాధికారుల అనుమతి లేకపోవడం, వారంతా సెలవులో ఉన్నప్పుడు జరగడం, కాల్చిన స్వీపర్ విశాఖ వెళ్లిపోవ డంపై

వివరాలు 2లో..



# వైసీపీకి గుడ్ బై చెప్పిన ఆళ్ల నాని

- పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా
- ఏలూరులో వైసీపీ కార్యాలయం కూల్చివేసినట్లు వెల్లడి
- లీజు ముగియడంతో స్థలాన్ని యజమానికి అప్పగించామని వివరణ



వివరాలు 2లో..

## రుణమాఫీ పూర్తికాకముందే విమర్శలా?

రాష్ట్రంలో పంట రుణాల మా ఫీ ప్రక్రియ పూర్తికాకముందే విపక్ష నాయకులు తొందరప డుతున్నారని, రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికే రూ.2 లక్షల వరకు రుణాలను



వివరాలు 2లో..

## రాష్ట్రంలో ఏడు కొత్త ఎయిర్‌పోర్టులు

- ఏర్పాటు అవకాశాలపై పౌర విమానయాన శాఖ మంత్రి
- రామ్మోహన్‌నాయుడితో కలిసి సమీక్షించిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న ఏడు ఎయిర్‌పోర్టులను 14కి పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ఆ శాఖ



వివరాలు 2లో..

# పెట్టుబడులపై దుష్ప్రచారం వద్దు

ఏ సంస్థలూ తరలిపోవట్లేదు..
త్వరలో నూతన పారిశ్రామిక విధానం
అమెరికా, కొరియా ఒప్పందాలతో రూ.35,800 కోట్ల పెట్టుబడులు
గత ప్రభుత్వ ఎంవోయూలనూ ముందుకు తీసుకెళ్తాం
విలేకరులతో మంత్రి శ్రీధర్‌బాబు



తెలంగాణలోకి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే ప్రోత్సాహకాలు, యువతకు ఉద్యోగాలు లభించేలా త్వరలో కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించనున్నట్లు పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భారీ సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఒక విధానం లేకుండా పోయిందని, నాలుగైదు వారాల్లో దీనికి కొత్త విధానం తెస్తామని చెప్పారు. అమెరికా, దక్షిణ కొరియాల్లో సీఎంతో పాటు పర్యటించి వచ్చిన ఆయన శుక్రవారం సచివాలయంలో విలేకరులకు ఆ విశేషాలు వెల్లడించారు.అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో రూ.35,800 కోట్ల విలువైన పారిశ్రామిక అవగాహన ఒప్పందాలు జరిగాయని చెప్పారు. అమెరికాలో 19 ఒప్పందాల ద్వారా రూ.31,500 కోట్ల పెట్టుబడులతో 30,750 కొత్త ఉద్యోగాలు రానున్నాయని, దక్షిణ కొరియాలో రూ.4,300 కోట్ల విలువైన ఆరు ఒప్పందాలు జరిగాయని

వివరాలు 2లో..

# ఆగస్టు 15 లోగా రుణమాఫీ పూర్తిచేస్తామన్నారు.. ఎక్కడ చేశారు?

తెలంగాణలో ఆగస్టు 15 తర్వాత రైతులంతా రుణవిముక్తులు అవుతారని సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా ప్రకటనలు చేశారు.. ఇప్పుడు లెక్కలు చూస్తే కేవలం 22 లక్షల మంది రైతులకు, రూ.17 వేల కోట్ల రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించి గతంలో హరీశ్ రావుకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య ఛాలెంజ్ ల పర్వం కొనసాగిన విషయం తెలిసిందే. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీది బోగస్ హామీ అని, ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ క్రమంలోనే ఆగస్టు 15న రూ.2 లక్షల వరకున్న రైతుల రుణాలను మాఫీ చేస్తున్నట్లు వైరా సభావేదికపై సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికలో హరీశ్ రావును కించపరిచేలా పోస్టులు పెడుతున్నారు. దీనిపై శనివారం హరీశ్ రావు స్పందించారు. రైతు రుణమాఫీకి సంబంధించి తన సవాలు గురించి మాట్లాడేందుకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.

**రుణమాఫీ పాక్షికమే..**

రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి బూటకపు మాటలు చెబుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ఓ మాట, ఇప్పుడొక మాట అన్నట్లుగా మాటలతో పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. ఆగస్టు 15 లోపు రాష్ట్రంలో సంపూర్ణ రుణమాఫీ చేస్తే తాను రాజీనామా చేస్తానన్నారు. అయితే, ప్రభుత్వం రుణమాఫీ పూర్తిగా చేయలేదని, పాక్షికంగా మాత్రమే చేసిందని తెలిపారు. రుణమాఫీ లెక్కల విషయానికి వస్తే కాంగ్రెస్ నేతలు, రేవంత్ రెడ్డి చెప్పిన మాటల ఆధారంగానే మాఫీ లెక్కలు పరిశీలించవచ్చని చెప్పారు. రేవంత్ రెడ్డి వివిధ సందర్భాలలో మాట్లాడిన మాటలను వినిపిస్తూ రుణమాఫీ ఎక్కడ పూర్తయిందో చెప్పాలని కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టోలో రూ.40 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. దీనికి సంబంధించిన పేపర్లను హరీశ్ రావు మీడియాకు చూపించారు. ప్రభుత్వంలోకి వచ్చాక రైతు రుణమాఫీపై కేబినెట్ మీటింగ్ తర్వాత ఈ మొత్తం నిధులు రూ.31 వేల కోట్లకు తగ్గించారని గుర్తుచేశారు. రుణమాఫీ అమలుకు రాష్ట్ర బడ్జెట్ లో రూ.26 వేల కోట్లు మాత్రమే కేటాయించారని హరీశ్ రావు చెప్పారు. దీనిపై తాను అసెంబ్లీలోనే ప్రభుత్వాన్ని నిలదీశానని గుర్తుచేశారు. "ఎన్నికల మేనిఫెస్టోలో 40 వేల కోట్లని అన్నారు.. కేబినెట్ సమావేశంలో 31 వేల కోట్లు చెప్పారు, బడ్జెట్ లో 26 వేల కోట్లు కేటాయించారు. ఈ నిధులు ఎక్కడ సరిపోతాయి? ఎవరికి ఎగవెడతరు?" అని ప్రశ్నించినట్లు చెప్పారు. వైరా సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన తర్వాత నిజంగానే రుణమాఫీ పూర్తిచేశారేమోననే ఆశతో లెక్కలు చూశామని హరీశ్ రావు చెప్పారు. అయితే, రాష్ట్రంలో ఇప్పటి వరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాత్రమే మాఫీ అయినట్లు గుర్తించామని హరీశ్ రావు చెప్పారు. రుణమాఫీ పూర్తిచేయకుండా తనను రాజీనామా చేయమనడం కాదు.. రైతు రుణమాఫీ పాక్షికంగానే చేసినందుకు ప్రజలను క్షమాపణ కోరాలని, నిజాయితీ ఉంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

# పెట్టుబడులపై దుష్ప్రచారం వద్దు

- మొదటి పేజీ తరువాయి

వివరించారు. పరిశ్రమలు తరలిపోతున్నాయంటూ భారాస చేస్తున్న దుష్ప్రచారాలు మానుకోవాలని, పెట్టుబడులపై ఇలాంటి ప్రచారం చేయడం తగదని సూచించారు. భారాస పదేళ్లలో చేసుకున్న పారిశ్రామిక ఒప్పందాల్లో 30 శాతం మాత్రమే అమలులోకి వచ్చాయని పేర్కొన్నారు. అమరరాజా సంస్థకు గత ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రోత్సాహకాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, ఆ పరిశ్రమ తరలిపోతుందన్న ప్రచారం అవాస్తవమని స్పష్టం చేశారు. కొరియాలోని యంగ్‌వన్ సంస్థ హైదరాబాద్‌లో ఫ్యాషన్‌సిటీ ఏర్పాటు చేయనుందని, దీనికి శంషాబాద్ ఎయిర్‌పోర్టు దగ్గర పది ఎకరాల భూమి కేటాయించామన్నారు. దక్షిణ కొరియాకు అత్యధిక ఒలింపిక్స్ పతకాలు అందిస్తున్న కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ సహకారంతో హైదరాబాద్‌లోనూ అలాంటి క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పారు. "తెలంగాణ ఏర్పాటు తరువాత సీఎం ఆధ్వర్యంలోని బృందం తొలిసారిగా పెట్టుబడుల కోసం ఆగస్టు 4 నుంచి 13 వరకు అమెరికా, దక్షిణ కొరియాల్లో పర్యటించింది. అమెరికాలో వ్యాపారవేత్తలతో 50 సమావేశాలు, మూడు పారిశ్రామిక రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాం. కొరియాలో వివిధ పారిశ్రామిక సంస్థలు, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ (కొఫోటీ), కొరియన్ బ్యూటీ ఇండస్ట్రీ అసోసియేషన్ (కొబిటా)తో సమావేశాలు జరిగాయి. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ పెట్టుబడులకు పలు సంస్థలు ఆసక్తి చూపాయి.

**ఒప్పందాల పురోగతికి ప్రత్యేక కేంద్రం..**

పెట్టుబడుల ఒప్పందాలను ముందుకు తీసుకెళ్లేందుకు పరిశ్రమలశాఖలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేస్తాం. గతంలో మేం దావోస్‌లో పర్యటించినప్పుడు రూ.40,232 కోట్ల ఒప్పందాలు కుదిరాయి. భూముల గుర్తింపు, ప్రభుత్వ విభాగాల అనుమతులు పూర్తికావాల్సి ఉంది. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను కూడా అమలులోకి తెచ్చేందుకు కృషిచేస్తాం. భారాస ప్రభుత్వం పరిశ్రమలకు రూ.3750 కోట్ల రాయితీలను కాగితాలకే పరిమితం చేసింది. వాటి చెల్లింపు విషయాలను పరిశీలిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు రాయితీలు రాలేదు. దావోస్ పర్యటనలో కాగ్నిజెంట్ సీఈవోతో మాట్లాడి జీసీసీ విస్తరణకు ఒప్పందం చేసుకోగా.. ఐదునెలల్లోనే ఆ సంస్థ విస్తరణను పూర్తిచేసింది. కార్నింగ్ సంస్థ ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిందని తప్పుడు ప్రచారాలు చేశారు. ఆ సంస్థ ఫ్లోకెమిస్ట్రీ, నైపుణ్యంపై పెట్టుబడుల కోసం ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెజాన్ సంస్థ క్లౌడ్ ఇన్‌ఫ్రాకు హైదరాబాద్ ఏడబ్ల్యూఎస్ ప్రాంతాన్ని అతిపెద్ద హబ్‌గా మార్చనున్నట్లు తెలిపింది. దీనిపై రెండు, మూడు నెలల్లో ఆ సంస్థ ముందుకు రానుంది. అమెరికాలోని మోనార్క్ ట్రాక్టర్స్ సంస్థ ఇక్కడ పరీక్ష, ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చింది. ప్రపంచంలో అగ్రగామిగా ఉన్న అంగెన్ సంస్థ హైదరాబాద్‌లో కొత్త పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఫాక్స్‌కాన్‌కు వేర్వేరు విభాగాల్లో పరిశ్రమలున్నాయి. హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలో రెండు, మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభం కానుంది. ఇతర విభాగాలకు సంబంధించి కూడా రాష్ట్రంలో విస్తరణ పనులు ప్రారంభించాలని ఆ సంస్థ ఛైర్మన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో కలిసి విజ్ఞప్తి చేశారు.

**స్వచ్ఛబయోతో ఒప్పందంలో తప్పేంటి?**

స్వచ్ఛబయో సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఆరోపిస్తున్నారు. అందులో తప్పేముంది? ఒప్పందం చేసుకున్నంత మాత్రాన వారికేం భూములు, ప్రోత్సాహకాలు ఇవ్వలేదు. పెట్టుబడులు పెట్టేందుకు ఎవరు ముందుకొచ్చినా ఆహ్వానిస్తాం. 30-40 ఏళ్ల పాటు విదేశాల్లో ఉన్నవారు.. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ఇథనాల్ ప్లాంటు, బయో ఫ్యూయల్ టెక్నాలజీని రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ టెక్నాలజీపై 17 ఏళ్లుగా పరిశోధనలు చేసి పేటెంట్లు పొందారు. దాదాపు రూ.1000 కోట్ల వరకు పెట్టుబడులు తీసుకొస్తామని ఒప్పందం చేసుకున్నారు. కేటీఆర్ బంధుమిత్రులు కూడా తెలంగాణ పారిశ్రామిక ప్రవంతిలో భాగస్వాములవుతామంటే ఆహ్వానిస్తాం" అని శ్రీధర్‌బాబు వివరించారు.

**తెలంగాణ ఆవిర్భావం తరువాత కేసీఆర్ బృందం రెండు ప్రత్యేక విమానాల్లో వెళ్లి.. 15 రోజుల పాటు చైనాలో పర్యటించి రూ.వెయ్యికోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. అందులో రూ.100-200 కోట్ల ఒప్పందాలూ అమల్లోకి రాలేదు.**

**తెలంగాణ అభివృద్ధికి దోహదపడేలా పెట్టుబడులు పెట్టేందుకు అదానీ ముందుకొచ్చారు. కానీ అవి రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉంటే అనుమతించం. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ అదానీ సంస్థల అక్రమాలపై జాతీయస్థాయిలో చేసే పోరాటంలో మేమూ భాగమవుతాం.**

శ్రీధర్‌బాబు

# బడ్జెట్ సాయం సత్వరం అందించండి

- మొదటి పేజీ తరువాయి

కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తొలిసారి దిల్లీకి వచ్చిన ముఖ్యమంత్రి.. బడ్జెట్లో కేటాయించిన నిధుల సత్వర విడుదలే ప్రధాన ఎజెండాగా ప్రధానితో చర్చించారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యమిస్తూ కేటాయింపులు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పోలవరం, అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగేందుకు సహకారం అందించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన నిధులను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించి, విడుదల చేయాలని కోరారు. దీనివల్ల జాప్యం లేకుండా నిర్మాణ పనులు మొదలుపెట్టి అనుకున్న గడువులోపు ప్రాజెక్టు పూర్తి చేయడానికి వీలవుతుందని విజ్ఞప్తి చేశారు. అమరావతికి బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థిక సాయాన్ని సాధ్యమైనంత త్వరగా అందిస్తే రాజధాని నిర్మాణ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లడానికి వీలవుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన వివిధ ప్రాజెక్టులను చేపట్టడానికి ప్రత్యేక మూలధన పెట్టుబడి సాయం చేస్తామని విభజన చట్టంలో చెప్పిన విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు బడ్జెట్‌లో ప్రకటించిన ప్రత్యేక సాయాన్ని కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు వీలుగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు విడుదల చేయాలని విన్నవించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కూ ఇవే విజ్ఞప్తులు చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రప్రదేశ్ ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని.. దానిలో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ ఆపేసి, సెయిల్‌లో విలీనం చేసి లాభదాయకంగా నడిపేందుకు చర్యలు తీసుకోవాలని ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రి జేపీ నడ్డాను కలిసి రాష్ట్ర సత్వర అభివృద్ధికి సహకరించాలని చంద్రబాబు కోరారు.

**దయాఫ్రం వాల్ నిర్మాణంపైనే ప్రధాన చర్చ**

శుక్రవారం జలవనరుల మంత్రి సీఆర్ పాటిల్‌తో జరిగిన సమావేశంలో దయాఫ్రం వాల్ నిర్మాణం పైనే ప్రధాన చర్చ జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. కేంద్ర ప్రభుత్వ నిపుణులు నివేదిక ఇచ్చిన నేపథ్యంలో ఇకపై కేంద్ర జల్‌శక్తిశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని దయాఫ్రం వాల్‌ను సాధ్యమైనంత త్వరగా, భద్రంగా నిర్మించేలా దిశానిర్దేశం చేయాలని కోరారు. దయాఫ్రం వాల్, ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం, అనుబంధ పనులకు అవసరమైన డిజైన్లకు సాధ్యమైనంత త్వరగా అనుమతులిచ్చి ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు సహకరించాలని కేంద్ర జలసంఘం అధికారులకు విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల పర్యటనలో చంద్రబాబు ప్రధానమంత్రితోపాటు, పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అంశాలపై కూలంకషంగా చర్చించారు. ప్రధాని, కేంద్ర మంత్రులు చంద్రబాబు ప్రతిపాదించిన అన్ని అంశాలపై సానుకూలంగా స్పందించారని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, తెదేపా లోక్‌సభాపక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీలు సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, బస్తిపాటి నాగరాజు, సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్‌నాయుడు ఉన్నారు.

**రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు తీరుద్దాం**

హోం మంత్రి అమిత్ షాతో జరిగిన సమావేశంలోనూ విభజన చట్టం ప్రకారం చేయాల్సిన పనుల గురించి చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్డీయే అధికారం చేపట్టిన తర్వాత మొదలుపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. కేంద్రం నుంచి తగిన చేయూతనందించాలని కోరగా అమిత్‌షా సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో ప్రజలు ఏం ఆశించి కూటమికి ఓటేశారో ఆ ఆకాంక్షలను నెరవేర్చడానికి కలిసికట్టుగా పనిచేద్దామని ఇద్దరు నాయకులు నిర్ణయించారు.

# రాష్ట్రంలో ఏడు కొత్త ఎయిర్‌పోర్టులు

- మొదటి పేజీ తరువాయి

అధికారులను కోరారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు దిల్లీ వచ్చిన సీఎం.. పౌర విమానయాన శాఖ కార్యాలయానికి వెళ్లి రామ్మోహన్‌నాయుడు, ఆ శాఖ అధికారులతో శనివారం చర్చించారు. అనంతరం రామ్మోహన్‌నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. "ఏపీలో సివిల్ ఏవియేషన్ రంగం అభివృద్ధిపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏడు ఎయిర్‌పోర్టులు పనిచేస్తున్నాయి. కొన్నింటిలో టెర్మినల్ సామర్థ్యాలు పెంచే పనులు చేపడుతున్నాం. వీటిని వెంటనే పూర్తి చేయాలని చంద్రబాబు కోరారు. కొత్త విమానాశ్రయాలను నిర్మించాలని అడిగారు. ప్రభుత్వం భూమి గుర్తిస్తే నిర్మిస్తామని హామీ ఇచ్చాం. తొలుత శ్రీకాకుళం, దగదర్తి, కుప్పం, నాగార్జునసాగర్‌లను అభివృద్ధి చేయాలని గుర్తించాం. ఆ తర్వాత తుని-అన్నవరం, తాడేపల్లిగూడెం, ఒంగోలులో ఉన్న అవకాశాలను అధ్యయనం చేస్తాం. పుట్టపర్తిలో ఉన్న ప్రైవేటు ఎయిర్‌పోర్టును ప్రజలకు ఉపయోగపడేలా ఏం చేయొచ్చో సీఎం చూడమన్నారు.

**శ్రీశైలంలో వాటర్ ఎయిర్‌డ్రోమ్..**

వారం రోజుల్లో సీప్లేన్ విధానాన్ని విడుదల చేయబోతున్నాం. దాన్ని ఏపీ అద్భుతంగా ఉపయోగించుకోవచ్చు. ప్రకాశం జిల్లాలో, శ్రీశైలంలో వాటర్ ఎయిర్‌డ్రోమ్ పెట్టాలనుకుంటున్నాం. చంద్రబాబు సహకరిస్తామని హామీ ఇచ్చారు. భోగాపురాన్ని 2026 కల్లా, విజయవాడ విస్తరణ పనులు వచ్చే ఏడాది జూన్ నాటికి, రాజమండ్రి పనులు ఆగస్టుకు, కడపలో పనులను డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రజావసరాల కోసం ఏపీలో డ్రోన్స్ వినియోగాన్ని ఎలా పెంచగలం అన్నదానిపై చర్చించాం. దీనిపై ఏపీలో వచ్చే రెండు మూడు వారాల్లో జాతీయ స్థాయి అవగాహన కార్యక్రమం చేపడతాం. విజయవాడ నుంచి ముంబయి, దిల్లీ, బెంగుళూరు, విశాఖపట్నానికి విమానాలు పెంచుతున్నాం"అని రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు.

## 'రుణమాఫీ'పై ఫ్లెక్సీల రగడ

- మొదటి పేజీ తరువాయి

దుండగులను రక్షించడం శోచనీయమని చెప్పారు. ఒక ఎమ్మెల్యే అధికారిక నివాసంపైనే ఈ తరహా దాడి జరిగిందంటే సామాన్యుల పరిస్థి తి ఏమిటన్నారు. లీసుల సమక్షంలో ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి ప్రజ లను భయభ్రాంతులకు గురిచేయడం కాంగ్రెస్ మార్క్ పాలనకు నిద ర్శనం. వెంటనే ఈ ఘటనపై డీజీపీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**సీఎం ఫ్లెక్సీతో క్యాంప్ ఆఫీసుకు కాంగ్రెస్**

ఇదిలా ఉండగా ఇవాళ ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ ఫ్లెక్సీని తీసుకొని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు బయల్దేరారు కాంగ్రెస్ నేతలు. కేసీఆర్ పదవి కోల్పోయి 8 నెలలు గడిచినా ఆయన ఫ్లెక్సీని ఎమ్మెల్యే అధికారిక నివాసంలో ఏర్పాటు చేయడం ఏమిటని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ర్యాలీగా వెళుతున్న సిద్దిపేట కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణతో పాటు కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్ వాహనంలో ఎక్కించుకుని పోలీస్ స్టేషన్ కి తరలించారు. దీంతో సిద్దిపేటలో ఫ్లెక్సీల వార్ మరింతగా హీట్ పెంచింది.

## వైసీపీకి గుడ్ బై చెప్పిన ఆళ్ల నాని

ంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్య మంత్రి, వైసీపీ కీలక నేత ఆళ్ల నాని సంచలన ప్రకటన చేశారు. వైసీపీ నుంచి వైదొలుగుతున్నట్లు స్పష్టం చేశారు. గతంలో పదవులకు రాజీనామా చేశానని, ప్రస్తుతం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రిజైన్ చేసినట్లు వెల్లడించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. వ్యక్తిగత కారణాలతో వైసీపీకి రాజీనామా చేశానని తెలిపారు. పార్టీకి, పార్టీ పదవులకు రాజీనామా వెనక పూర్తిగా వ్యక్తిగత కారణాలే ఉన్నాయని వివరించారు. ఏలూరులో వైసీపీ కార్యాలయానికి సంబంధించి లీజు గడువు ముగిసిందని ఆళ్ల నాని చెప్పారు. దీంతో అక్కడ పార్టీ కార్యాలయం కోసం ఏర్పాటు చేసిన షెడ్లను కూల్చేశామని తెలిపారు. స్థలం యజమాని అనుమతితో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపామని, ఆ తర్వాత షెడ్లను తొలగించి స్థలాన్ని అప్పగించామని వివరించారు.

## పోలవరం దస్త్రాల దహనం

- మొదటి పేజీ తరువాయి

అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సూపరింటెండెంట్ కుమారిపైనే ఆరోపణలు వస్తున్నాయి. రాజమహేంద్రవరం ఆర్డీవో శివజ్యోతి, ఇతర అధికారులు అవన్నీ జిరాక్స్ పత్రాలని, వ్యర్థ కాగితాలని ప్రకటించారు. పూర్తిగా కాలిన కొన్ని దస్తావేజులను చూపిస్తే అవి కలర్ జిరాక్స్‌లని తేల్చేశారు. దస్త్రాలు కాల్చినచోట చేతిరాతతో ఉన్న కాగితాలు, పచ్చసిరాతో ఉన్నతాధికారులు సంతకాలు చేసినవి కనిపించాయి. ఆధార్‌ల నకళ్లు, ఫొటోలు, రెవెన్యూ స్టాంప్‌పై రైతులు సంతకాలు చేసిన పత్రాలు... ఆ చెంతనే ఖాళీ మద్యం సీసాలు ఉన్నాయి. ఘటనా స్థలాన్ని డీఎస్పీ భవ్య కిషోర్, జిల్లా అగ్నిమాపక అధికారి మార్టిన్ లూథర్ కింగ్ పరిశీలించారు.

## బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

- ఎమ్మెల్యే గోరంట్ల

దస్త్రాలు కాల్చిన ప్రాంతాన్ని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పోలీసులతో కలిసి పరిశీలించారు. అక్కడ పూర్తిగా కాలిన పత్రాలను సీజ్‌చేయాలని పోలీసులకు సూచించారు. సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న అధికారులను బదిలీ చేయకపోతే ఇలాంటి ఘటనలకే పాల్పడతారని.. ఈ విషయంలో ప్రభుత్వం ఇప్పటికే ఆలస్యం చేసిందన్నారు.

## రుణమాఫీ పూర్తికాకముందే విమర్శలా?

- మొదటి పేజీ తరువాయి

మాఫీ చేశామన్నారు. అంత కంటే ఎక్కువ అప్పు ఉంటే మిగిలిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత వారి ఖాతాల్లో రూ.2 లక్షలు జమ చేస్తామని తెలిపారు. అర్హులై రుణమాఫీ వర్తించని వారు వ్యవసాయ అధికారిని సంప్రదించి రికార్డులు సమర్పిస్తే వారికీ వర్తింపజేస్తామన్నారు. శనివారం ఆయన తన నివాసంలో రుణమాఫీపై విలేకరులతో మాట్లాడారు. మరోవైపు వ్యవసాయశాఖ సైతం ఇదే విషయంపై ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రి మాట్లాడుతూ "రాష్ట్రంలోని 35 బ్యాంకులకు సంబంధించిన 3,292 శాఖలు, 909 వ్యవసాయ సహకార సంఘాల నుంచి 2019 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 09 వరకు తీసుకున్న పంటరుణాల వివరాలు తెప్పించాం. అందులో ఆధార్ కార్డు నంబరు తప్పుగా నమోదైన ఖాతాలు, పంట రుణంలో అసలు కన్నా వడ్డీ ఎక్కువ ఉన్న ఖాతాలు మినహాయించగా... పాస్ బుక్ ఉండి రుణాలు పొందిన ఖాతాల సంఖ్య 42 లక్షలుగా తేలింది. వారందరికీ రుణమాఫీ వర్తించేలా ఉత్తర్వులు విడుదల చేశాం. జులై 18న రూ.లక్ష వరకు రుణాలున్న ఖాతాదారులు 11,50,193 మందికి రూ.6,098.93 కోట్లు విడుదల చేశాం. రెండో విడతలో రూ.1.5లక్షల వరకు రుణాలున్న 6,40,823 మందికి రూ.6,190.01 కోట్లు విడుదల చేశాం. మూడోవిడతలో పంద్రాగస్టునాడు రూ.2 లక్షలలోపు రుణాలున్న 4,46,832 ఖాతాలలో రూ.5,644.24 కోట్లు వేశాం. మొత్తంగా మూడు విడతల్లో 22,37,848 ఖాతాలకు రూ.17,933.19 కోట్ల నిధులు విడుదలయ్యాయి. పంద్రాగస్టులోగా రూ.2 లక్షల వరకు రుణం ఉన్న రైతులందరినీ రుణ విముక్తులను చేస్తామనే మాట నిలబెట్టుకున్నాం. రూ.2 లక్షల కంటే అధికంగా ఉన్న రుణం మొత్తాన్ని ఖాతాదారుడు జమచేసిన తర్వాత రైతులకు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధపడుతుండగా విపక్షాలు తొందరపడడం దురదృష్టకరం. ఉదాహరణకు ఒక రైతుకు రూ.2.10 లక్షల రుణముంటే.. అదనంగా ఉన్న రూ.10 వేలు బ్యాంకులో జమ చేస్తే.. ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.2 లక్షలు బ్యాంకులో జమ చేస్తుంది. వీటిని కలుపుకొంటే రుణమాఫీ మొత్తం మరింత పెరుగుతుంది. రూ.31 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం రూ.18 వేల కోట్లతో సరిపెట్టిందని.. జరుగుతున్న అబద్ధపు ప్రచారాన్ని రైతులు నమ్మవద్దు.

**తప్పులుంటే సవరిస్తాం**

బ్యాంకు ఖాతాలు సరిగాలేనివి, కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు, ఆధార్ నంబర్లలో తప్పులున్నవి, పాస్ బుక్ నంబర్లు లేనివి, బ్యాంకు ఖాతాలో, ఆధార్‌లో ఉన్న పేరుతో సరిపోలని వారి రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. వీటన్నింటినీ సరిచేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. బ్యాంకులో సాంకేతిక కారణాలతోనూ దాదాపు 22 వేల ఖాతాల్లో వేసిన సొమ్ము కూడా వెనక్కి వచ్చింది. తప్పులను సరిచేసి వ్యవసాయ శాఖ ఇప్పటికే 8వేల ఖాతాలకు తిరిగి డబ్బులు జమ చేసింది. మాఫీ కాని రైతులు మండల వ్యవసాయ అధికారిని కలిసి అందుకు కారణం తెలుసుకొని సవరించుకోవడం ద్వారా రుణమాఫీ పొందేందుకు అర్హులవుతారు. కుటుంబ నిర్ధారణ జరగనందున రుణమాఫీ పొందని వారు ఫిర్యాదు చేస్తే అధికారి స్వయంగా రైతు కుటుంబాల దగ్గరికి వెళ్లి ఖాతాదారులు, వారి కుటుంబ సభ్యులు, ఆధార్ వివరాలు పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తార"ని తుమ్మల తెలిపారు.

**నెలరోజుల్లో పరిష్కారం**

'ఆధార్‌లో, బ్యాంకు ఖాతాలో ఉన్న పేరు సరిపోలకపోతే, రైతులు సరైన పేరున్న అప్‌డేటెడ్ ఆధార్ కార్డును సమర్పించాల్సి ఉంటుంది. నెల రోజుల్లో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిష్కరిస్తాం" అని వ్యవసాయ శాఖ తెలిపింది.

**రూ.2 లక్షలపైన రుణాలున్న ఖాతాలు 12 వేలు**

రూ.2 లక్షల కంటే ఎక్కువగా పంట రుణం ఉంటే.. అదనంగా ఉన్న మొత్తాన్ని బ్యాంకులో జమ చేసిన వారికి ప్రభుత్వం ఆదివారం నుంచే మాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇలాంటి ఖాతాలు రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల వరకు ఉన్నట్లు గుర్తించామన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో రైతుబడి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వ్యవసాయ ప్రదర్శన(ఎగ్జిబిషన్)ను శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలో నల్గొండ జిల్లాకే అత్యధికంగా రూ.1,433 కోట్ల మాఫీ జరిగింది. కర్షకులు పామాయిల్ లాంటి వాణిజ్య పంటల సాగు వైపు దృష్టిసారించాలి. బత్తాయికి హైదరాబాద్‌లోని పండ్ల మార్కెట్ సమీపంలో ఎగుమతి సదుపాయం కల్పించాం" అని తెలిపారు.

## ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సీ.ఐ.లు



**చిత్తూరు జిల్లా ,పలమనేరు నియోజకవర్గం, ఆగస్టు17, సీకే న్యూస్.** పలమనేర్ పట్టణం టిడిపి కార్యాలయంలో, ఎమ్మెల్యేఅమర్నాథ్ రెడ్డినిశనివారం ఉదయం,నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అర్బన్ సిఐనరసింహారాజు మరియు పలమనేరు రూరల్ సీఐ మురళీమోహన్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఈ సందర్భంగా రూరల్ మరియు అర్బన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి శాంతి భద్రతలు పరిరక్షించాలని ఎమ్మెల్యే సీ.ఐ.లకు సూచించారు.

## మానసిక వికలాంగుల పాఠశాలలో భోజన వితరణ



**పలమనేరు నియోజకవర్గం, ఆగస్టు 17 సి కె న్యూస్:** పలమనేరు నియోజకవర్గం లో పి మధుమోహన్రావు సామాజిక సేవా కార్యకర్త చాలామందికి సుపరిచితుడు.

ఈరోజు ఆయన కుమారుడు పి కార్తికేయ జన్మదిన సందర్భంగా, పలమనేరుకు సమీపాన ఉన్న, మానసిక వికలాంగుల పాఠశాల యందు విద్యార్థులకు భోజనం, బిస్కెట్లు, చాక్లెట్లు కార్తికేయ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.

పి కార్తికేయ చిన్న నాటి నుండి అత్యంత చురుకుగా ఉండేవాడు మరియు చదువులో మొదటగా ఉన్నాడు.

ఈరోజు మా అబ్బాయి కార్తికేయ బర్త్డే సందర్భంగా, ఈ పాఠశాలలో భోజనం ఇవ్వడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా మధుమోహన్రావు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కార్తికేయ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## మెడికో విద్యార్థినిపై అత్యాచార ఘటనను నిరసిస్తూ కొవ్వొత్తుల నిరసన.

- ఎన్.ఎస్.యు.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 17,**
బెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరంలో మెడికల్ విద్యార్థిని పై అత్యాచార ఘటనను నిరసిస్తు ఎన్.ఎస్.యు.ఐ నేషనల్ అధ్యక్షుడు వరుణ్ చౌదరి మరియు ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి ఆదేశానుసారం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ మెడికో విద్యార్థిని అత్యాచార ఘటన దురదృష్టకరం అన్నారు. అత్యాచార ఘటనకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు..

ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు అబ్దుల్ హమీద్, షేక్ అజార్, కందాల విజయ్, మాలిక్ దీపక్, తరుణ్, రాచకొండ సాయి, షేక్ షాను, కాటి సందీప్, షేక్ సద్దాం, షేక్ ఇస్మాయిల్, మోహిన్, సమీర్, మజార్, తదితరులు పాల్గొన్నారు...

## అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి.

- మహిళలపై దాడులును శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు.
- ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 17,**
కోల్ కత్తా లో వైద్యురాలపై జరిగిన హత్యను నిరసిస్తూ శనివారం అశ్వాపురం మండల కేంద్రంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాకేష్,ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాయపూడి రాజేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇటీవల కోల్ కత్తా లో జరిగిన అత్యాచారం, హత్యను ఖండించారు,ఈ దుర్ఘటన యావత్ భారతావని నివ్వెరపోయేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# కలకత్తా వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారాన్ని ఖండించండి.

- నిందితుల్ని ఉరి తీయాలి.
- మహిళా చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి..
- సిట్టింగ్ జడ్జి తో విచారణ చేసి కుటుంబానికి న్యాయం చేయాలి.
- పి డి ఎస్ యు భద్రాచలం డివిజన కార్యదర్శి
- మునిగేలా శివ ప్రశాంత్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 17,**కలకత్తాలో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఆర్ ఆర్ వాహిని కాలేజీలో నిరసన కార్యక్రమం ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ పాల్గొని మాట్లాడుతూ... మహిళా చట్టాలని ప్రతిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాలకుల నిర్లక్ష్యం,వైఫల్యాల మూలంగానే అత్యాచార సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. మహిళలు విద్యార్థినీ లు బస్సులో ప్రయాణ సందర్భంలో కూలీ అడ్డాల లో, నిర్మానుష ప్రాంతాలలో, విద్యాసంస్థలలో మార్కెట్, ప్రైవేట్ కంపెనీలలో ఎక్కడ చూసినా మహిళలు అభద్రతా భావానికి గురవుతున్నారని ఎప్పుడు ఎలాంటి సంఘటనలు జరుగుతాయో ఊహించలేని పరిస్థితు ల్లో మహిళలు ఉన్నారని ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా నిర్భయ చట్టాన్ని తీసుకువచ్చినా. అత్యాచార నిరోధక చట్టం పూర్తి స్థాయిలో అమలు చేయకపోతే ఇలాంటి దుర్మార్గపు సంఘటన నిలుపుదల చేయడం సాధ్యం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు యువకులు మత్తు మందు పదార్థాలకు లోనై విచక్ష ణారహితంగా వ్యవహరిస్తూ అత్యాచార సంఘటనలకు పాల్పడుతున్న వైనం అనేక సందర్భాల లో ఉన్నప్పటికీ ప్రభుత్వాలు గంజాయి, డ్రగ్స్, కొకైన్ లాంటి మత్తుపదార్థాల ను నిలుపుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన అనేక నష్టాలను మహిళలు చవిచూడాల్సి వస్తుందని తక్షణమే తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కలకత్తాలో సామ యొక్క అత్యాచారం జరిగిన వైద్య విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని, అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్ట్ యాక్ట్ లాంటి చట్టాలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల అంతా ఐక్యం చేసి ఉద్యమాల్ని చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు తదితరులు పాల్గొన్నారు.

## కోల్కత్తా అత్యాచార ఘటనపై వైద్యుల నిరసన




**పలమనేరు నియోజకవర్గం ఆగస్టు 17 సి కె న్యూస్:**కలకత్తాలో, ప్రభుత్వాసుపత్రిలో, జూనియర్ డ్యూటీ డాక్టర్ పై,అత్యంత పాశవికంగా అత్యాచారంచేసి, హత్య చేసిన విషయం అందరికీ తెలిసిందే.

ఈ విషయంపై దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య వర్గాలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు ఈరోజు, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాయి.

ఈ నిరసనలో భాగంగా... పలమనేరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ మమతా రాణి మాట్లాడుతూ....

కలకత్తా ఘటన అత్యంత హేయమైనదని, ప్రాణాలు పోసే దేవాలయం లాంటి ఆసుపత్రిలో, ప్రాణాలు పోసే దేవత ప్రాణాలు తీయడం అత్యంత పాశవికమని, చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, భారతదేశంలో వైద్యరంగంలో నూటికి 70 మంది మహిళలే ఉన్నారని, అటువంటి మహిళలకు రక్షణ లేకపోతే, డ్యూటీలు చేసుకోవడం కష్టం అవుతుందని , అత్యాచార ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మమితా దేవ్నాథ్ కు కన్నీటి నివాళులర్పిస్తున్నామని మమతారాణి తెలియజేశారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పలమనేర్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ... ఐఎంఏ సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీ ఆదేశాల మేరకు, ఈరోజు నుండి రేపు ఉదయం వరకు అత్యవసర సేవలు మినహా, ఔట్ పేషెంట్ విభాగాన్ని నిలిపివేయడం జరుగుతుందని, అత్యంత హేయమైన ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కి పడిందని, ఇటువంటి రాక్షసులకు కఠినంగా శిక్షలు పడాల్సిన అవసరం ఉందని, ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ సిబ్బందితో కలిసి తన ఆవేదనను వెలిబుచ్చారు.

డాక్టర్లు మాట్లాడుతూ.... ఇటువంటి హేయమైన పాశవికమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చట్టాలు రావాల్సిన అవసరం ఉందని, డాక్టర్లు డ్యూటీలో ఉన్నప్పుడు రోగుల బంధువులు డాక్టర్లపై దాడి చేస్తున్నారని, అటువంటి వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని, బలమైన చట్టాలు ఉన్నప్పుడే ఇటువంటివి జరగకుండా నిరోధించగలరని ఈ ఈ సందర్భంగా డాక్టర్లు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఫ్ల కార్డులతో తమ నిరసనను వ్యక్తం చేశారు ,

ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్లు ...మమతారాణి, యుగంధర్, శారద. నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్ధార్థ ఒకేషనల్ కాలేజ్ ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా" తెల్లం వెంకట్రావు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 17,**భద్రాచలం గుప్తా కన్వెన్షన్ హాల్ నందు సిద్ధార్థ ఒకేషనల్ కాలేజీ ఫ్రెషర్స్ పార్టీలో విద్యార్థులు ఆటపాటలతో అందర్నీ అలరించారు. సిద్ధార్థ ఒకేషనల్ కాలేజీ ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్ రెడ్డి,భీమవరపు వెంకటరెడ్డి, తాండ్ర నరసింహారావు, గాదే మాధవరెడ్డి ప్రిన్సిపాల్ సురేందర్, స్టాఫ్ విజయలక్ష్మి, సమిత, శ్రావణి, గోపి, శివ, హరీష్ తదితరులు పాల్గొన్నారు...

## కోల్ కత్తా లో వైద్యురాలి పై జరిగిన అత్యాచార ఘటన పై నిరసన



**సి కె న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 17,**
శనివారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కోల్ కత్తా లో వైద్యురాలి పై జరిగిన అత్యాచార ఘటనను నిరసిస్తూ ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిన ముష్కరులను త్వరగా గుర్తించి వారిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి కఠినంగా శిక్షించాలని కోరుతూ స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ నేతృత్వంలోని వైద్య సిబ్బంది తమ నిరసనను వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ కిరణ్ కుమారి అరుణకుమారి నాగు బండి వెంకటేశ్వర్లు ధర్మపురి రవికుమార్ దనసరి రాంబాబు జోగా వెంకన్న రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## కాంచనపెల్లి పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు ప్రధాన ఉత్సవం .

ముఖ్య అతిథులు యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 17.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం జెండా ఆవిష్కరించిన తర్వాత .

పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డేగల అంజయ్య యాదవ్ వారి నాన్నగారి పేరున. మరియు వారి అన్న గారి పేరున వారి జ్ఞాపకార్థం విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టరు మరియు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంట అయిత పరంజ్యోతి



**సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 18 రిపోర్టర్ (కొండి శ్రీనివాస్ )**మెదక్ జిల్లా చేగుంట మండల్ కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ సఫాయి కార్మికులుగా పనిచేసిన ఎర్ర పెద్ద లచ్చవ్వ మరియు ఎర్ర దుర్గయ్య వీరు మరణించిన విషయం తెలుసుకొని అయిత పరంజ్యోతి వారి రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి 3000 రూపాయలు తో పాటు మరియు 100 కేజీల బియ్యము బ్యాగులను అందజేశారు ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి సోమ సత్యనారాయణ కట్ట శ్రీనివాస్ శంకర్ సాదు జనరల్ సింగ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## కోతుల బెడద కోసం చేగుంట జిల్లా పరిషత్ హై స్కూల్ కి 14000. సహాయం అందించిన అయిత.పరంజ్యోతి



**సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 18 రిపోర్టర్ (కొండి శ్రీనివాస్ )** చేగుంట మండల్ పట్టణ కేంద్రంలో. జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులు కోతులతోని చాలా ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయుల బృందం ప్రముఖ సంఘ సేవకర్త. అయిత పరంజ్యోతి. దృష్టికి. తీసుకెళ్లగా వెంటనే స్పందించి. స్కూల్ చుట్టూ జాలి వేయించడం జరిగింది సుమారు 14 వేల రూపాయల తో వేయించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# పేషెంట్ల పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి..





● జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 17:పేషెంట్ల పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే వైద్యాధికారులకు సూచించారు.శనివారం నాడు ఆయన వలిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను పరిశీలించారు.వార్డులు తిరిగి పేషెంట్లతో ఏ సమస్యలపై ఆసుపత్రికి వచ్చింది అడిగి తెలుసుకున్నారు.వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అందుబాటులో అన్ని రకాల మందులను, రాపిడ్ కిట్స్ సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పారిశు ద్యపనులు పక్కగా నిర్వహించాలని, దోమల వ్యాప్తి నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ స్వామి, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నూతన బజాజ్ చేతక్ స్కూటీని ప్రారంభించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా .



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.
బజాజ్ సంస్థ వారు నూతనంగా మార్కెట్ లోకి విడుధల చేసిన బజాజ్ చేతక్ స్కూటీ పట్టణంలోని కమల్ మిత్రా బజాజ్ షోరూంలోకి రావటంతో , సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు శనివారం నూతన స్కూటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు రహమత్తః పాషా ఎం.ఎల్.ఏ దంపతులకు సాధర స్వాగతం పలికి,మొక్కను బహూకరించారు.ఈ కార్యక్రమంలో కమల్ మిత్రా యాజమాన్యం కమల్ పాషా,షాకీర్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్,చెట్టుమాల ఈశ్వర్,రఫీ,యూనిస్,సన్నీ,వలి,వంగా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్స్ ల వితరణ.

● సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో .



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.
సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలోని సత్యం పేట, బంగ్లా బజార్, గ్రామాల పరిధిలో ప్రాథమిక పాఠశాలల్లో చదువుకుంటున్న 62 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్స్ లను అందజేశారు. ఈ పాఠశాలలు మారుమూల గ్రామాలలో ఉండడం,ఈ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు పేదలు కావడంతో సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్స్ లు వితరణగా అందజేశారు.
ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని, కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులను పనులకు పంపకుండా చదివించాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. తమకు నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్స్ లు అందజేసిన సుధారాణికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో కిష్టారం ఓసి ఉత్తమ ఉద్యోగులకు ఘన సన్మానం



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.
సత్తుపల్లి కిష్టారం ఓపెన్ కాస్ట్ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికై నటువంటి ఉద్యోగులను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు కిష్టారం ఓసి ఫిట్ సెక్రెటరీ బాలాజీ ఆధ్వర్యంలో ఉత్తమ సింగరేణియన్ కార్పొరేట్ అవార్డు అందుకున్న ఫిట్టర్ ఏ.శ్రీనివాస్ , కొత్తగూడెం ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు అందుకున్న ఈపీ ఆపరేటర్ బొక్క శ్రీనివాస్ మరియు జనరల్ మజ్దూర్ ఆవునూరు రాజేశ్వరరావు లను ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ నాయకులు పూలమాలలతో , శాలువాతో సన్మానించారు.
ఈ కార్యక్రమంలో డి.శ్రీనివాస్ , గుత్తుల నవీన్ , మేడిపల్లి శ్రీనివాస్ , కుంటి సుధాకర్ , ఈ.శ్రీనివాస్ , నజీర్ , ఉదయ భాస్కర్ , పిచ్చయ్య , జితేందర్ రెడ్డి , వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు , మెకానికల్ ఫోర్ మెన్ అక్బర్ , బుర్రి భాస్కర్ అన్వర్ , చల్ల కృష్ణ , బుడిగ వెంకటరమణ , ఎలక్ట్రిషన్ చంద్రశేఖర్ , గడల రాజశేఖర్ , మేడిపల్లి బాలరాజు , సర్వే రాజశేఖర్ , ఏసు పాదం , బాలు , ఇమామ్ ఇతర నాయకులు , ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఉద్యోగస్తులు సంబరాలు.

● జూనియర్ లైన్ మెన్ లు, అసిస్టెంట్ లైన్ మెన్ లగా పదోన్నతులు.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.విద్యుత్ శాఖలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి జూనియర్ లైన్ మెన్ నుండి అసిస్టెంట్ లైన్ మెన్ పదోన్నతులు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ జారీ చేయటంతో సత్తుపల్లి డివిజన్ లో విధులు నిర్వహిస్తున్న 39 జూనియర్ లైన్ మెన్ లు, అసిస్టెంట్ లైన్ మెన్ లగా పదోన్నతులు పొందారు.
పదోన్నతులు పొందిన విద్యుత్ ఉద్యోగులు సత్తుపల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు బాణాసంచా కాల్చి,మిఠాయిలు తినిపించుకుని సంబరాలు నిర్వహించారు.పదోన్నతులపై విద్యుత్ శాఖ బీసీ సంఘం హర్షం వ్యక్తం చేసింది.
విద్యుత్ కార్మికుల కష్టాన్ని గుర్తించి ఇప్పటికైనా పదోన్నతులు కల్పించినందుకు సత్తుపల్లి డివిజన్ బీసీ సంఘం తరపున ప్రభుత్వానికి ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ యాజమాన్యానికి సత్తుపల్లి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు షణ్ముఖ చారి,బలరాం కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా రక్షణ చట్టాలు అమలులో పాలకులకు చిత్తశుద్ధి లేదు.

● కలకత్తా వైద్య విద్యార్థులపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి.
● సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు.
● ఐ.ఎం.ఏ నిరసన కార్యక్రమానికి సంఘీభావాన్ని, మద్దతు తెలిపిన సిపిఎం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 17,కలకత్తా వైద్య విద్యార్థిని పై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన దారుణ హత్యకు నిరసనగా భద్రాచలం ఐఎంఏ ఆధ్వర్యంలో డాక్టర్స్ చేపట్టిన నిరసన దీక్షకు సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకీ మహిళలపై దాడులు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణగా ఎన్ని చట్టాలు ఉన్నా వాటిని అమలు పరిచే దానిలో పాలకులకు చిత్తశుద్ధి కరువైందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బెంగాల్ రాష్ట్రంలోని తృణమూల్ ప్రభుత్వాలు బాధ్యత వహించాలని తక్షణమే ఈ ఈ ఘటనకు పాల్పడిన ముద్దాయిలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు నకిరీకంటి నాగరాజు, కుంజ శ్రీను మరియు ఐద్వా నాయకులు నాదెళ్ల లీలావతి, జీవన జ్యోతి, ఎర్రంశెట్టి పూర్ణ, జి రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ డాక్టర్ల బందుకు సంఘీభావం తెలిపిన హుజూర్నగర్ డివిజన్ ఆర్ఎంపి సంఘం

● అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 17
పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తా నగరంలో మహిళ డాక్టర్ అత్యాచార ఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాన్ ఎమర్జెన్సీ సేవలను ఒకరోజు బందు చేయాలని నిర్ణయించి అమలు చేస్తున్న సందర్భంగా ఐఎంఏ డాక్టర్ల బందుకు రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ హుజూర్నగర్ డివిజన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ సంఘీభావం తెలియజేశారు. తక్షణమే ఇట్టి సంఘటనలో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా వైద్యులకు రక్షణ కల్పించాలని అన్నారు.

## పేదలకు ఇంటి స్థలాలు, సాగు భూములు ఇవ్వాలి

● సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు డి. ఈశ్వర్



సీకే న్యూస్ ప్రతినిధి ,పెంట్లవెల్లి ఆగస్టు 17:
స్థానిక మండల కేంద్రంలో శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెంట్ల వెల్లి మండల కమిటీ సమావేశం నిర్వహించారు మండల నాయకులు ఎస్ హనుమంతు అధ్యక్షతన పెంట్లవెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు ఆ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ పెంట్లవెల్లి మండలం లోని జటప్రోలు గోప్లా పూర్, యంగం పల్లి తండ, సింగ వరం, పెంట్లవెల్లి, కొండూరు గ్రామాల్లో ఉన్న ఇండ్ల స్థలాలు, సాగు భూములను పేదలకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ఇంటింటి సర్వే నిర్వహించి పేదలను గుర్తించిందనీ వారు తెలిపారు గ్రామాల్లో ఇండ్ల స్థలాలు సాగు భూమిలేని పేదలు ఎంతోమంది చాలా దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాక ముందు పేదలందరికీ ఇళ్ల స్థలాలు సాగుభూములను పంచుతామని వాగ్దానం చేసిందనీ, నేటికీ అవి పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తున్నదనీ వారు మండిపడ్డారు ఏరు దాటక ముందు ఓడ మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న అనే చందంగా బిజెపి, కాంగ్రెస్, ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయనీ 78 ఏళ్ల స్వాతంత్ర కాలంలో పేదలు ఇళ్ల స్థలం కావాలి సాగుభూమి కావాలి అని అడుగుతుంటే కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు సంపన్నవర్గాలకు ఊడిగం చేస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలందరికీ భూములు పంచకుంటే పేదలందర్నీ సమీకరించి పెద్ద ఎత్తున భూ పోరాటాలు నిర్వహించి పేదలకు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు శ్రీనివాసులు ఎల్. ఎల్ల గౌడ్ ఎం. తిమ్మ స్వామి తదితరులు పాల్గొన్నారు

## చేగుంట బ్రిలియంట్ స్కూల్ లో .అడ్వాన్స్.రక్షాబంధన్ సెలబ్రేషన్



సి.కె న్యూస్ చేగుంట ఆగస్టు 18 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )చేగుంట మండల్ పట్టణ కేంద్రంలో నాడు 17.09.2024 శనివారం బ్రిలియంట్ ప్రవేట్ పాఠశాలలో ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో అడ్వాన్స్ గా రక్షాబంధన్ సెలబ్రేషన్ నిర్వహించారు. చిన్న పిల్లల.నుండి పెద్ద పిల్లల వరకు ఉన్న బాలికలతో బాలురులకు రాఖిలు కట్టుకొన్ని రక్షబంధన్ ఘనంగా నిర్వహించి. మరియు ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులకు కూడా రాఖీలు కట్టకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ కృష్ణ కుమార్ డైరెక్టర్స్ . అరిఫ్. సురేష్. మరియు బ్రిలియంట్ స్కూల్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు చిల్డ్రన్స్ పాల్గొన్నారు

## సిద్ధార్థ ఓకేషనల్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే.

డాన్స్ తో ఉర్రూతలూగించిన చిన్నారుల





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 17,భద్రాచలం కేంద్రంగా సిద్ధార్థ విద్యా సంస్థలు ఇప్పటికే ఎంతో మంది విద్యార్థులను మంచి భవిష్యత్తు తీర్చి దిద్దిన ఘనత కేవలం సిద్దార్థకే చెందుతుంది.
శనివారం కళాశాలలో నూతనంగా వొచ్చే విద్యార్థుల కు కళాశాల అవగాహనతో అందరి విద్యార్థులు కలిసిమెలిసి ఉండేలాగునా ఆనవాయితీ తో ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు.
ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... మీ మంచి భవిష్యత్తు ఇప్పటి నుండే మీ బంగారు భవిష్యత్తు కి సిద్ధార్థ మంచి వేదిక కావాలని చేదు వ్యసనాలకు బానిసలు కాకుండా కష్ట పడి చదివి మీ గ్రామానికి, మీ తలిదండ్రులకు మీ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.
విద్యాసంస్థలు అధినేత శ్రీనివాస్ మాట్లాడుతూ...మీ భవిష్యత్తు మా విద్యాసంస్థలు లు నుండి మొదలై ఎంతో మందికి ఉన్నత స్థానాన్ని కల్పించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎమ్ పి హెచ్ డబ్ల్యు, ఎమ్ ఎల్ టి, పారా మెడికల్ అన్నీ బ్రాంచెస్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూతలూగించారు.ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం కలిసి ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులే....

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 17,** విద్యార్థుల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయు లేనని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో చాలామంది మొదటి తరం విద్యార్థులు అని, వారి తల్లిదండ్రులకు కూడా వారి పిల్లల చదువు పట్ల ఆసక్తిని కలిగించవలసిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద ఖని లో గల జిల్లా విద్య శిక్షణ కేంద్రంలో వర్క్ షీట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...జిల్లాలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచడానికి వారికి ఇంటి పనిగా వర్క్ షీట్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 48 ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసి వారికి ముందుగా ప్రారంభ పరీక్ష నిర్వహించి ఫలితాలు సేకరించడం, ఈ 48 పాఠశాలలో 26 ఎన్నిక చేసిన పాఠశాలలలో వర్క్ షీట్ల కార్యక్రమాన్ని 20 రోజులపాటు అమలు చేసి తదుపరి ఒక తుది పరీక్ష నిర్వహించి ఫలితాలను బేరీజు వేసుకున్న తర్వాత సానుకూల ఫలితాలు వస్తే ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రారంభ స్థాయిలో 20 రోజులకు సరిపడా రెండు నుండి 5వ తరగతి విద్యార్థులకు తెలుగు గణితము మరియు ఆంగ్లము భాషలకు సంబంధించిన వర్క్ షీట్లను తయారు చేయించి వాటిని విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి మాట్లాడుతూ పిల్లలకు ఈ వర్క్ షీట్లను ఇంటి పనిగా ఇవ్వటం వల్ల ఉపాధ్యాయులపై ఎటువంటి భారం పడదని అంతేగాక ఆకర్షణీయంగా ఉన్న ఈ వర్క్ షీట్లను విద్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సాహంతో ఇంటి వద్ద పూర్తి చేస్తారని దీనికోసం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తప్పనిసరిగా కృషి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజు శేఖర్ ఈ వర్క్ షీట్లను ఉపయోగించే విధానం పై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వర్క్ షీట్ల తయారీలో పాల్గొన్న జిల్లా రిసోర్స్ పర్సన్ల బృందాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నిక చేసిన 48 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దైవ సేవ చేస్తున్న పాస్టర్ దైవప్రసాద్ పై చేసిన దాడిని ఖండిస్తున్నాం

- సంఘం అధ్యక్షులు బ్రదర్ మీసాల గోవర్ధన్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 17:** గాజులరామారంలో దేవుని సేవ చేస్తున్న పాస్టర్ దైవప్రసాద్ పై చేసిన దాడిని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెల్లోషిప్ అధ్యక్షులు బ్రదర్ మీసాల గోవర్ధన్ ఖండించారు. ఈ యొక్క దాడి చేసిన వారిని వెంటనే పోలీసు వారు అరెస్టు చేసి క్రైస్తవులకు భద్రత కల్పించాలని అలాగే గాయపడిన పాస్టర్ కు మెరుగైన వైద్యము అందించి ప్రభుత్వము అన్ని విధాలుగా వారిని ఆదుకోవాలని హుజూర్నగర్ స్థానిక న్యూ లైఫ్ సిలోయం చర్చిలో జరిగిన ప్రత్యేక సమావేశంలో సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ గడ్డం డేవిడ్ రాజు చీఫ్ అడ్వైజర్ పాస్టర్ శామ్యూల్ గుండు కోశాధికారి పాస్టర్ సామ్యూల్ కిరణ్ సూర్యాపేట టౌన్ ప్రెసిడెంట్ పాస్టర్ కరుణాకర్ పాస్టర్ హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ సుధాకర్ హుజూర్నగర్ మండల ఉపాధ్యక్షులు పాస్టర్ కృపానందం గరిడేపల్లి అధ్యక్షులు పాస్టర్ దేవదానం చివేంల అధ్యక్షులు పాస్టర్ లింగ నాయక్ ఖండించారు ఇలాంటివి పునరావృత్తమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం జరిపి హత్య చేసిన దోషలను కఠినంగా శిక్షించాలి

- డాక్టర్ నాగేందర్ ఈఎస్ఐ ఇంచార్జ్ మెడికల్ ఆఫీసర్




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 17:** కలకత్తాలోని మెడికల్ కాలేజీలో ఊపిరితిత్తుల విభాగంలో పీజీ చదువుతున్న డాక్టర్ మోమిత ను అతి దారుణంగా హింసించి అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను వెంటనే శిక్షించాలని ఈఎస్ఐ ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. శనివారం హుజూర్నగర్ ఈఎస్ఐ హాస్పిటల్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల ఆరోగ్యం వారి బాగుకై పాటుపడుతున్న వైద్యులు మరియు వైద్య సిబ్బందిపై ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్న కిరాతకుల పై కఠిన చట్టాలను అమరపరచాలని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరారు. ఇట్టి నిరసనలో డాక్టర్ శివ శంకర్ ఫార్మసిస్టులు కరుణ అసిఫ్ ప్రవంతి ల్యాబ్ టెక్నీషియన్ శ్యాం కుమార్ స్టాఫ్ నర్స్ శాంతకుమారి సీతాదేవి సీనియర్ అసిస్టెంట్ మౌనిక ,జ్యోతి జూనియర్ అసిస్టెంట్ భూపాల్, ఏఎన్ఎం సునీత, ఎఫ్ ఎన్ ఓ వినీత సైదమ్మ రికార్డ్ అసిస్టెంట్ స్వాతి సబార్డినేటర్ నవీన్ ,ప్రశాంత్ జ్యోతి ,రాజేశ్వరి. తదితరులు పాల్గొన్నారు.

# మూడు విడతల్లో 57,983 మంది రైతులకు 415 కోట్ల 34 లక్షల 84 వేల 332 రూ" రుణమాఫీ.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా పరిష్కారానికి చర్యలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 17,** రైతు రుణమాఫీ లో భాగంగా మూడు విడతల్లో 57,983 మంది రైతులకు 415 కోట్ల 34 లక్షల 84 వేల 332 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో 28,801 మంది రైతులకు 136 కోట్ల 64 లక్షల 86 వేల 132 రూపాయలు, రెండో విడతలో 17309 మంది రైతులకు 147 కోట్ల 33 లక్షల 79 వేల 632 రూపాయలు, మూడో విడుతలో 11873 రైతులకు 131 కోట్ల 36 లక్షల 18 వేల 568 రూపాయలు రుణమాఫీ నగదు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు.

వ్యవసాయం మరియు సహకార శాఖ పంట రుణాలు రుణ మాఫీ 2024 ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కారానికి మార్గదర్శకాలు సూచనలను కలెక్టర్ ప్రకటించారు .

1. మండలంలో ఉన్న అన్ని బ్యాంకు శాఖలు/ సహకార సంఘాల రుణాకు మండల వ్యవసాయ అధికారి బాధ్యత వహిస్తారు.
2. ఫిర్యాదుల యొక్క అన్ని సందర్భాల్లో మండల వ్యవసాయ అధికారి తప్పనిసరిగా సీ ఎల్ డబ్ల్యు పోర్టల్ (%ఱఱఱ.ఎశ్రీఫ్.వశ్రీఖఅస్త్రుఅఱ.స్త్రశీఙ.ఱఅ%)లో రైతు సమాచార పత్రాన్ని యాక్సెస్ చేయాలి మరియు రైతు సమాచార పత్రం (రైతు సమాచార పత్రం) కాపీని రైతుతో పంచుకోవాలి.
3. ఆధార్ తప్పుగా ఉన్న సందర్భాల్లో మండల వ్యవసాయ అధికారులు తప్పని సరిగా రైతు నుండి ఆధార్ కార్డు కాపీని పొందాలి, పోర్టల్‌లో సరైన ఆధార్ అప్‌లోడ్ చేయాలి. ఓటరు కార్డు, వాహన లైసెన్స్, రైతు రేషన్ కార్డు వంటి ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాన్ని సేకరించి అప్‌లోడ్ చేయాలి.
4. కుటుంబాలు ఇంకా నిర్ణయించబడని సందర్భాల్లో మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా రైతు ఇంటిని సందర్శించి, రైతు వెల్లడించిన ఆధార్ కాపీలు, కుటుంబ సభ్యుల సంఖ్యను తప్పనిసరిగా సంగ్రహించాలి. కుటుంబ వివరాలను మండల వ్యవసాయ అధికారులు ద్వారా తప్పనిసరిగా పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలి.
5. రైతుకు రైతు పాస్‌బుక్ లేని సందర్భాల్లో, రైతు నుండి పొందిన తర్వాత దానిని పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు.
6. ఆధార్ లో పేరు మరియు లోన్ ఖాతాలో పేరు మధ్య లోపాలు లేదా అసమతుల్యత ఉన్న సందర్భాల్లో, రుణం తీసుకున్న వ్యక్తి యొక్క గుర్తింపును ఏర్పాటు చేయాలి మరియు రుణం తీసుకున్న వ్యక్తి యొక్క సరైన ఆధార్ నంబర్‌ను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి.
7. అసలు మరియు వడ్డీ మొత్తంలో సరిపోని పక్షంలో, రైతు నుండి ఒక దరఖాస్తును తీసుకుని, వివరాలను క్లుప్తంగా పేర్కొంటూ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. నిర్ధారణ మరియు దిద్దుబాటు కోసం అదే సంబంధిత బ్యాంకుకు పంపబడుతుంది.
8. పై కార్యకలాపాలలో పోర్టల్‌లో నవీకరణ ఉంటుంది కాబట్టిబీ పోర్టల్ త్వరలో నవీకరించబడిన తర్వాత ప్రస్తుత ప్రాతినిధ్యాలు మరియు పత్రాలను సేకరించి అప్‌లోడ్ చేయవచ్చు.

# ధర్మారం లో యాంటీ డ్రగ్ క్యాంపియన్

మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి: ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్



**సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండలంలో ధర్మారం గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పేరూరు ఎస్ ఐ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని తమ బంగారు భవిష్యత్తుని డ్రగ్స్ మత్తులో పడి నాశనం చేసుకోవద్దని దీనివల్ల కుటుంబాలు బజారున పడవలసి వస్తుందని, జీవితం చాలా విలువైనదని దానిని చిన్న చిన్న ఆనందం కోసం నాశనం చేసుకోవద్దని, మొదట్లో ఆనందాన్నిచ్చిన ఈ డ్రగ్స్ కి అలవాటు పడిపోతే తమ యొక్క జీవితాలే నాశనం అయిపోతాయని, మాదక మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తన యొక్క కుటుంబ బాధ్యతలని నిర్వర్తించాలని ఎస్సై యువతకు పిలుపునిచ్చారు.

ఈ మాదకద్రవ్యాల నిర్మూల, అవగాహనలో కార్యక్రమంలో భాగంగా త్వరలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని డ్రగ్స్ మరియు గంజాయి కి వ్యతిరేకంగా పోరాడుదామని, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల గురించి ఏదైనా సమాచారం తెలుస్తే పోలీసు వారికి ఈ క్రింది నెంబరుకి 8712670120 ఫోన్ చేసి తెలియజేయాలన, మీ యొక్క సమాచారం గోప్యంగా ఉంచబడునని తెలియజేశారు.

ఎస్పీ గారి ఆదేశాలకు మేరకు ధర్మారం గ్రామాలలో పోస్టల్ ఆవిష్కరించడం జరిగింది “” డ్రగ్ సమాచారం మాకు నగదు బహుమతి మీకు “” అని నినాదంతో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి.





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 17,** శనివారం సాయంత్రం స్థానిక గోవింద్ సెంటర్ నందు గల ఎస్టీ ఆశ్రమ పాఠశాలను తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఇల్లెందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ఎస్టి ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో బాలికలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందించే మెనూలో నాణ్యత పాటించాలని, వంటశాలలు , సౌచాలయాలు పరిశీలించినారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిశుభ్రత పాటించాలని విద్యార్థినిలను ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలు మెరుగుపరచుకోవడం కోసం సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాంపల్లి ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్ ,పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. పద్మావతి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు, రిటైర్డు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దుర్గం సూరయ్య ఆధ్వర్యం పుస్తకాలను వితరణ

**సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్** :ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు, రిటైర్డు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దుర్గం సూరయ్య ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు ఆంగ్ల భాష అభివృద్ధికి ఉపయుక్తమగు ఏడు వేల ఐదు వందల రూపాయల విలువ చేయు ఆంగ్ల నోటు పుస్తకాలు మరియు ఆంగ్ల వ్యాకరణ పుస్తకాలు వితరణ చేయనైనది.

ఆంగ్ల ఉపాధ్యాయుడు చల్లగురుగుల మల్లయ్య అభ్యర్థన మేరకు జిల్లా కేంద్రానికి సుదూరంగా ఉన్న వాజేడు నాగారం ఉన్నత పాఠశాల లో చదివే 155 మంది విద్యార్థుల విద్యాభివృద్ధిని కాంక్షించి పుస్తకాలను నోటు పుస్తకాలను వితరణ చేసారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు మాట్లాడుతూ దుర్గం సూరయ్య సార్ రిటైర్ అయినప్పటికీ విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిస్వార్థంగా సామాజిక సేవ చేయడం గొప్ప విషయమని అన్నారు. మండల విద్యాధికారి టి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ,మారుమూల గిరిజన ప్రాంతమైన పాఠశాల విద్యార్థుల కోసం వ్యయ ప్రయాసలకు ఓర్చి విద్యార్థులకు ఆంగ్ల భాషాభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయం వారి సేవలు మాకు స్ఫూర్తి దాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్,వెంకట రమణ,కుమార్ బాబు,కంచు ప్రభాకర్,రాజ్యలక్ష్మి,రాజేష్ షిండే,కోకిల శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.




# కీర్తి శేషులు అల్లం ఉమారాణికి నివాళులర్పించిన మంత్రి ఉత్తమ్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 17:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఉమ్మడి నల్లగొండ మాజీ గ్రంథాలయ చైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డి సతీమణి కీర్తిశేషు లు అల్లం ఉమారాణి దశదిన సంతాప సభ శనివారం కౌండిన్య ఫంక్షన్ హాల్ లో జరిగింది ఇట్టి కార్యక్రమానికి మంత్రి శ్రీ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో

ఆయన వెంట టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఈడుపుగంటి సుబ్బారావు, టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా,

హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున గారు.సమ్మెట సుబ్బరాజు, కస్తాల శ్రవణ్ కుమార్,సైదులు నాయక్, దాసరి పున్నయ్య,బెల్లంకొండ ప్రసాద్,రెడ్డి, తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## బంగ్లాదేశ్‌లోనూ ఉక్రెయిన్ తరహా పరిస్థితులు

బంగ్లాదేశ్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలు చూస్తుంటే.. పదేళ్ల క్రితం ఉక్రెయిన్‌లో జరిగిన పరిణామాలు గుర్తుకొస్తున్నాయి. అప్పటి వరకు మిత్రరాజ్యాలుగా ఉన్న దేశాలే ఒక్కసారిగా శత్రువులుగా మారిపోయిన పరిస్థితి ఉక్రెయిన్ ? రష్యా మధ్య చోటుచేసుకోగా.. ఇప్పుడు బంగ్లాదేశ్-భారత్ మధ్య సంబంధాలు సైతం అదే మాదిరిగా మారాయి. సరిగ్గా పదేళ్ల క్రితం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో పెద్ద ఎత్తున ప్రజాందోళన చెలరేగింది. నిరసనకారులు చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ఇందులో కొందరు నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఆగ్రహించిన ప్రజలు మరింత ఉధృతంగా విరుచుకుపడ్డారు. ఫలితంగా నాటి ఉక్రెయిన్ అధ్యక్షుడు విక్టర్ యంకోవిచ్ గద్దె దిగాల్సి వచ్చింది. అంతేకాదు, తన ప్రాణాలు కాపాడుకోడానికి రష్యాలో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. విక్టర్ యంకోవిచ్ రష్యా అనుకూల వైఖరిని అవలంబించారు. యురోపియన్ యూనియన్, నాటో లో ఉక్రెయిన్ చేరాలన్న ప్రతిపాదనలను ఆయన వ్యతిరేకించారు. ఈ క్రమంలో యంకోవిచ్‌ను ఆ పదవి నుంచి తప్పించడం కోసం అగ్రరాజ్యం అమెరికానే కుట్ర చేసిందని అప్పట్లో అనేక కథనాలు, విశ్లేషణలు వచ్చాయి. ఉక్రెయిన్ ప్రజాందోళన వెనుక అమెరికా మద్దతు ఉందన్న విషయాన్ని ఆ దేశానికి డిప్యూటీ సెక్రటరీ ఆఫ్ స్టేట్‌గా పనిచేసిన విక్టోరియా నులాండ్ స్వయానా అంగీకరించారు. ఉక్రెయిన్ ప్రజాందోళనలు కేవలం అధ్యక్షుణ్ణి గద్దె దించడం, ప్రభుత్వాన్ని పడగొట్టడం వరకే పరిమితం కాలేదు. అంతటితో ఉద్యమం ముగియలేదు. ఉక్రెయిన్‌లో రష్యన్ భాష ఎక్కువగా మాట్లాడే క్రిమియా, డాన్‌బాస్ ప్రాంతాల్లో ఆందోళనలు దారితప్పాయి. రష్యన్ భాష మాట్లాడే ప్రజలను నిరసనకారులు లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడ్డారు. ఈ పరిస్థితుల్లో రష్యన్ భాష మాట్లాడే ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్న క్రిమియాను రష్యా ఆక్రమించుకుని, తమ భూభాగంలో కలుపుకుంది. ఆనాడు రగులుకున్న నిప్పు.. దశాబ్దకాలంగా కొనసాగుతూ 2022లో రెండు దేశాల మధ్య యుద్ధానికి దారితీసింది. తీరా ఇంతజరిగినా ఇప్పటికీ ఉక్రెయిన్ యురోపియన్ యూనియన్‌లో, నాటో (ఔయిా)లో సభ్యత్వం పొందలేకపోయింది. మొత్తంగా ఒకనాటి సోవియట్ యూనియన్‌లో భాగంగా ఉన్న ఉక్రెయిన్, రష్యా ప్రభావం నుంచి బయటపడాలన్న ఆలోచనతో మొదలైన ప్రజా ఉద్యమంచి వరకు ఆ దేశాన్ని అమెరికా కబంధ హస్తాల్లోకి నెట్టేసింది. పేరుకు ఉక్రెయిన్ ? రష్యా యుద్ధంలా కనిపిస్తున్నప్పటికీ.. అది అమెరికా ? రష్యా మధ్య జరుగుతున్న యుద్ధమని, మధ్యలో ఉక్రెయిన్ బలి పశువుగా మారిందని ప్రపంచ పరిణామాల గురించి అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ అర్థమవుతోంది. సరిగ్గా ఉక్రెయిన్ తరహాలో పదేళ్ల తర్వాత బంగ్లాదేశ్‌లో దేశాధినేతను గద్దె దించడమే లక్ష్యంగా ప్రజా ఉద్యమం ఎగిసిపడింది. 2024 జూన్ నెలలో మొదలైన ఉద్యమం, జులై నాటికి తీవ్రరూపం దాల్చి హింసాత్మకంగా మారింది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన ఈ ఆందోళనల్లో పలువురు నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో నిరసనకారులు మరింత రెచ్చిపోయారు. ఆగస్ట్ నాటికి ఆ ఆందోళనలు దేశ ప్రధాని షేక్ హసీనా నివాసాన్ని ముట్టడించే వరకు చేరుకున్నాయి. విధిలేని పరిస్థితుల్లో హసీనా దేశాన్ని విడిచి తాత్కాలికంగా భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. ఉక్రెయిన్ మాదిరిగానే ప్రజాందోళనలు దేశాధినేతను గద్దె దించాయి. సోవియట్ యూనియన్‌లో భాగంగా ఉండి, విడిపోయి స్వతంత్ర రాజ్యంగా ఉన్న ఉక్రెయిన్ తమ మాతృదేశం లాంటి రష్యాతో కయ్యం పెట్టుకోగా.. ఇప్పుడు ఒకనాటి బ్రిటీష్ ఇండియాలో భాగంగా భారత్‌లో అంతర్భాగంగా ఉండి, 1947లో విడిపోయి ఈస్ట్ పాకిస్తాన్‌గా, ఆ తర్వాత భారత్ చొరవతో స్వతంత్ర దేశంగా అవతరించిన బంగ్లాదేశ్‌లో కూడా భారత్ వ్యతిరేక భావజాలమే ప్రస్తుతం కనిపిస్తోంది. నిరసనకారులు షేక్ హసీనాను 'భారత ఏజెంట్' అని నిందించడమే కాదు, భారత్ అనుకూల వైఖరిని తప్పుబట్టారు. ఇక్కడ కూడా ప్రజాందోళనలు హసీనాను గద్దె దించడంతో శాంతించలేదు. భారత్ అనుకూల వైఖరితో ఉండే మైనారిటీ వర్గాలైన హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులకు, హింసకు పాల్పడుతున్నారు. అయితే ఈ ఆందోళనల వెనుక కూడా అమెరికా హస్తం ఉందన్నది షేక్ హసీనా ఆరోపణ. బంగ్లాదేశ్‌లోని సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని తమ సైనిక అవసరాల కోసం ఇవ్వాల్సిందిగా అమెరికా అడిగిందని, అందుకు తాను అంగీకరించకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని హసీనా వెల్లడించారు. భారత వ్యతిరేక వైఖరితో ఉన్న నిరసనకారులు.. షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం కల్పించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంగ్లాదేశ్ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఈ రెండు దేశాల మధ్య కొనసాగిన సత్సంబంధాలు, మైత్రిని ప్రశ్నార్థకంలో పడేసేలా ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వ వైఖరి కనిపిస్తోంది. ఆ దేశంలో భారత్ వస్తువులను బహిష్కరిస్తున్నారు. భారతీయులపై అనుచితంగా ప్రవర్తిస్తున్నారు. గతంలో హిందీ భాష వాడకంపై బంగ్లాదేశ్‌లో వ్యతిరేకత వ్యక్తమైంది. హిందీ భాషను ఉపయోగించడాన్ని నిరసనకారులు బంగ్లాదేశ్‌కే అవమానకరమని బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఇదంతా ఒకెత్తయితే.. షేక్ హసీనా అధికారంలో ఉండగా భారత గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ ను ఉపయోగించుకుని తనకు వ్యతిరేకంగా వ్యవహరించేవారిపై మారణహోమానికి పాల్పడ్డారని నిందిస్తున్నారు. తాత్కాలికంగా ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం ఇప్పటికే అనేక మంది రా ఏజెంట్లను అరెస్టు చేయడమే ఇందుకు నిదర్శనం. మొత్తంగా బంగ్లాదేశ్ సర్వసత్తాక స్వతంత్ర రాజ్యంగా అవతరించడానికి సహకరించిన భారతదేశంపై కృతజ్ఞతాభావం ఉండాల్సిన చోట బంగ్లాదేశ్ కొత్త తరాన్ని భారత్ పట్ల విషాన్ని నింపుతోంది. యువతను రెచ్చగొడుతోంది. షేక్ హసీనా పాలనలో వాణిజ్యం, సరిహద్దులు, రక్షణ సహా అనేక ఇతర రంగాల్లో పరస్పర సహకారానికి ద్వైపాక్షిక ఒప్పందాలు, నదీ జలాల ఒప్పందాలు చేసుకున్న భారత్‌కు ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిణామాలు ఆందోళన కల్గిస్తున్నాయి. కొత్త ప్రభుత్వంతో కూడా సత్సంబంధాలు కొనసాగించాలన్న భారత్ ప్రయత్నాలకు ఇవన్నీ అడ్డంకిగా మారాయి. బంగ్లాదేశ్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థులు.. షేక్ హసీనాను బంగ్లాదేశ్ ప్రభుత్వానికి అప్పగించాలని భారతదేశాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాందోళనలను అణిచివేసే క్రమంలో జరిగిన కాల్పులు, నిరసనకారుల మరణాలపై షేక్ హసీనాను హత్యానేరం కింద కేసులు పెట్టాలన్నది వారి డిమాండ్‌గా ఉంది. మరోవైపు తమ ఉద్యమానికి ఎలాంటి విదేశీశక్తుల సహాయం లేదని చెబుతున్నారు. తమ ఉద్యమాన్ని కించపరిచేందుకు భారత్ చేస్తున్న కుట్రగా వారు అభివర్ణిస్తున్నారు. ఆ దేశంలో మైనారిటీలపై ఎలాంటి దాడులు జరగలేదని, కేవలం భారత్ చేస్తున్న దుష్ప్రచారమేనని నిందిస్తున్నారు. మొత్తంగా నిన్నమొన్నటి వరకు ప్రపంచమంతా మెచ్చుకున్న భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ మాదిరిగా మారడం అందరికీ ఆందోళన కల్గిస్తోంది. ఇది భవిష్యత్తులో భారత్ ? పాకిస్తాన్ తరహా ఉద్రిక్త పరిస్థితులకు దారితీయవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

### చేపలు, కోడిగుడ్లు మంచివి

### క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

### వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.



**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది. లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

**నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి**

**పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి**

**స్ట్రెచింగ్ వ్యాయామాలతోనూ మంచి ఫలితాలు**



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# జాన్వీ కపూర్.. స్టన్నింగ్ గ్లామర్ ట్రీట్

బాలీవుడ్ లో హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న అందాల భామ జాన్వీ కపూర్. ఒకప్పటి స్టార్ హీరోయిన్ శ్రీదేవి కూతురుగా ఆమె బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. అయితే ఇప్పటి వరకు ఆమె కెరియర్ లో అరడజను సినిమాల వరకు హిందీలో చేసింది. అయితే అందులో మొదటి చిత్రం ధడక్ తప్ప ఏ ఒక్కటి కమర్షియల్ సక్సెస్ కాలేదు. నటిగా మంచి మార్కులు వేసుకున్న స్టార్ హీరోలతో జతకట్టే ఛాన్స్ లు మాత్రం హిందీ చిత్రపరిశ్రమలో రాలేదు. అయితే శ్రీదేవికి ఎలా అయితే తెలుగు చిత్రపరిశ్రమ స్టార్ ఇమేజ్ అందించిందో అలాగే జాన్వీకి కూడా ఊహించని స్థాయిలో పాన్ ఇండియా మూవీతో తెరంగేట్రం చేసే ఛాన్స్ వచ్చింది. అది కూడా గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ కి జోడీగా దేవర చిత్రంలో ఆమె మొదటి తెలుగు అవకాశం దక్కించుకుంది. ఇప్పుడు అక్కినేని యువ హీరో అఖిల్ కి జోడీగా ధీర అనే మూవీ కోసం జాన్వీ కపూర్ ని ఎంపిక చేయాలని అనుకుంటున్నారంట. అయితే ఇంకా అఫీషియల్ గా కన్ఫర్మ్ కాలేదు. జాన్వీ కపూర్ కి సినిమాల ద్వారా వచ్చే ఫేమ్ కంటే ఇన్ స్టాగ్రామ్ లో గ్లామర్ షోతో లభించిన పాపులారిటీ ఎక్కువ అని చెప్పాలి. ఇన్ స్టాగ్రామ్ లో జాన్వీ కపూర్ చేసే అందాల ప్రదర్శనని మిలియన్స్ లో ఫాలోవర్స్ ఉన్నారు.

ఇక సోషల్ మీడియా ద్వారా కాస్ట్యూమ్స్ ని ప్రమోట్ చేస్తూ జాన్వీ కపూర్ ఆదాయం కూడా భాగానే ఆర్జిస్తోంది. అందుకే రెగ్యులర్ గా హాట్ హాట్ కాస్ట్యూమ్స్ తో గ్లామర్ షో చేస్తూ ఫ్యాన్స్ కి అందాల విందు అందిస్తూ ఉంటుంది. ఈ ఫోటోలకి కూడా లక్షల్లో లైక్స్ వస్తాయి. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ కి మించిపోయే విధంగా జాన్వీ కపూర్ హాట్ షో ఉంటుందని చెప్పొచ్చు. తాజాగా మరోసారి గోల్డ్ కలర్ ట్రెడిషనల్ డ్రెస్ తో అదిరిపోయే రేంజ్ లో అందాల ప్రదర్శన చేస్తూ జాన్వీ కపూర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది.. మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన ఈ డ్రెస్సింగ్ లో జాన్వీ కపూర్ దివి నుంచి దిగి వచ్చిన అప్సరసలా ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఏకంగా 11 లక్షల మందికి పైగా జాన్వీ కపూర్ హాట్ ఫోటోలని లైక్ చేయడం విశేషం.









## బ్లాక్ డ్రెస్‌లో రకుల్ ప్రీత్ ఆకర్షణీయమైన క్లిక్‌లు

నలుపు చీరలో అలయ ఎఫ్ యొక్క అద్భుతమైన చిత్రాలు

# బచ్చన్ మనవరాలి రహస్యాలు తెలిస్తే షాక్ తింటారు!



అమితాబ్ బచ్చన్ మనవరాలు సామాజిక సేవికురాలు నవ్య నవేళి నందా కథానాయికగా ఆరంగేట్రం చేస్తుందా? అంటే ఇప్పటికీ దీనికి సరైన సమాధానం లేదు. అయితే నవ్య గురించి బయటికి తెలియని విషయాలెన్నో. ఆమె సోషల్ యాక్టివిస్ట్.. గొప్ప ఎంటర్ ప్రెన్యూర్.. స్టార్టప్ కంపెనీలను స్థాపించి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. తాజాగా నవ్య నేతృత్వంలోని ముంబై టౌన్ హాల్ ఓపెన్ మైక్ సెషన్ లో భాగంగా వ్యవస్థాపకత.. మానసిక ఆరోగ్యం.. మహిళలపై నేరాలు .. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం గురించి ఈ యంగ్ బ్యూటీ చర్చించారు. ఈ ఈవెంట్ ముంబై సెయింట్ జేవియర్స్ కాలేజీలో యువా భాగస్వామ్యంతో ప్రారంభమైంది. ఏడు నగరాల పర్యటన.. 25 కాలేజీల రోడ్ షోలతో %--%యు గ్రో గర్ల్%--% కార్యక్రమాన్ని నవ్య నవేళి కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నవ్య నవేళి విద్యార్థిగా ఉన్నప్పటి అనుభవాలను షేర్ చేసారు. నాకు ఆందోళన కలిగించే పరిస్థితులను కలిగించడం వల్ల.. ఆ వయసులో నేను సిగ్గుగా ఉండే అమ్మాయిగా.. రసహీనమైన బోరింగ్ విద్యార్థిగా ఉన్నాను!%----% అని నవ్య నవేలి నంద అన్నారు. మల్హార్ సాంస్కృతిక ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీ ఈవెంట్ లో 500 మంది విద్యార్థులను ఉద్దేశించి నవ్య నవేళి ప్రసంగించారు. బుధవారం సాయంత్రం సెయింట్ జేవియర్స్ కళాశాలలో ఈ వేడుక జరిగింది. ఒక అమ్మాయి వ్యాపారవేత్త కాకూడదని సూచించే విమర్శలను ఎలా ఎదుర్కోవాలని ఒక విద్యార్థి ఈ కార్యక్రమంలో అడిగినప్పుడు నవ్య నవేళి నందా స్పందిస్తూ .. వారికి గృహిణిని ఉదాహరణగా చెప్పండని అన్నారు. ఆమె ఇంటిని ఒక సంస్థలాగా నడుపుతుంది.. మల్టీ టాస్క్ లు నిర్వహిస్తుంది.. డెడ్ లైన్స్ ని అందుకుంటుంది అంటూ తనలోని ధీరోధాత్తతను ప్రదర్శించింది నవ్య. %--%యు గ్రో గర్ల్%--% రోడ్ షో మొదటి ప్రయత్నంలో యువ మహిళలను ప్రభావితం చేసే సమస్యలను.. వారి కలల సాధనకు ఏం చేయాలి? అనే విషయాలను ముచ్చటించారు. నవ్య నవేళి షోలో యువతులు తమ వ్యాపార ఆలోచనలను ప్రదర్శించవచ్చు. మార్కెట్ లింకేజీలు- మెంటర్ షిప్ - పిచ్ శిక్షణకు అవకాశాల్ని పొందవచ్చు. షార్ట్ లిస్ట్ చేసిన విద్యార్థులకు సీడ్ ఫండ్స్ కూడా అందుతాయి.